క్లుప్తంగా

చెంచులకు ఉచిత ఆధార్ సేవా కేంద్రం

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట గ్రామ సమీపంలోని చెంచుకాలనీలో ఉచిత ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం నిర్వహించారు. మొత్తం 30 మంది గిరిజనులకు ఆధార్ సేవలు అందించినట్లు జిల్లా చెంచు గిరిజన గ్రామాధికారి మధుసూదనరావు తెలిపారు. కాలనీలో మౌలిక వసతులపై స్థానికులతో చర్చించి, అవసరమైన పనులను గుర్తించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ నమోదు

కొనకనమిట్ల: మండలంలోని పలు అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరమ్మ తెలిపారు. గురువారం గొట్లగట్టులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆరేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతరం గొట్లగట్టు, చినమనగుండం, గరిమినపెంట గ్రామ సచివాలయాలను పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట ఈఓపీఆర్డీ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి


సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

గిద్దలూరు రూరల్: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని నగర పంచాయతీ కమిషనర్ డి.వెంకటదాసు అన్నారు. పట్టణంలోని కోటగడ్డ సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. మెప్మా సిటీ మేనేజర్ ప్రసాద్, వీఆర్‌ఓ వైపీ రంగయ్య, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

ఈ క్రాప్ రికార్డుల పరిశీలన


కంభంలో ఈ క్రాప్ చేసిన పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

కంభం: మండలంలోని కంభం, కందులాపురం, రావిపాడు, జంగంగుంట్ల గ్రామాల్లో శనగ పంటను గురువారం మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీనాయక్, వ్యవసాయాధికారిణి స్వరూప పరిశీలించారు. ఈ పంటకు సంబంధించి గతంలో నమోదు చేసిన వివరాలను సూపర్ చెక్ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరం


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

తర్లుపాడు: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. మార్కాపురం ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నిపుణులు పాల్గొని 100 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు విజయభాస్కర్, ఎస్సై బ్రహ్మనాయుడు, సలహాదారులు పోలేపల్లి జనార్దన్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి సుబ్రమణ్యం, నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఎన్.కార్తిక్, సంఘం నాయకులు మల్లికార్జునరావు, సత్యసాయి భజన మండలి కన్వీనర్ భవనం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పోస్టాఫీసులో నిలిచిన సేవలు

మార్కాపురం: మండలంలోని వేములకోట బ్రాంచ్ పోస్టాఫీసులో గత 15 రోజులుగా ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో పోస్టల్ సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా ఆర్డీ లావాదేవీలు, పోస్టల్ డిపాజిట్ ట్రాన్సాక్షన్లు, నగదు విత్‌డ్రాకు ఇంటర్నెట్ కచ్చితంగా అవసరం. అయితే గ్రామానికి వచ్చే ఇంటర్నెట్ లైను మరమ్మతులకు గురవడంతో పోస్టాఫీసులో సేవలు నిలిచాయి. దీంతో వినియోగదారులు మార్కాపురం ప్రధాన తపాలా కార్యాలయానికి వచ్చి లావాదేవీలు నిర్వహించుకోవాల్సి వస్తోంది. ఈ విషయమై పోస్టుమాస్టర్ షాకీరును వివరణ కోరగా.. శుక్రవారం నుంచి సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.

మేమూ మనుషులమే..

- జనాభా లెక్కల్లో ఉన్నామని గుర్తించండి
- కంభం మదర్ థెరిసా కాలనీవాసుల ఆవేదన
- వసతులు, రోడ్డు లేకపోవడంతో 226 మందిలో 40 కుటుంబాలే నివాసం
- కనీస మౌలిక వసతులు కల్పించాలని వేడుకోలు


మదర్ థెరిసా కాలనీ వ్యూ

కంభం: మదర్ థెరిసా కాలనీ.. కంభం పట్టణ శివారులో ఉన్న ఈ ప్రాంతంలో సమస్యలు తిష్టవేశాయి. కనీస మౌలిక వసతులు కల్పించాలని పాలకులను వేడుకుంటున్నా తమను గుర్తించడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. 2008లో ఏర్పడిన మదర్ థెరిసా కాలనీలో 226 మందికి రెండు సెంట్ల చొప్పున అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. అయితే ప్రస్తుతం అక్కడ 40 కుటుంబాలు మాత్రమే గృహాలు నిర్మించుకుని గత పదేళ్లుగా నివాసం ఉంటున్నారు. కొన్ని గృహాలు శ్లాబు దశలో, మరికొన్ని బేస్‌మెంట్ దశలో ఉన్నాయి.

రహదారి సమస్యతో సతమతం

హైవే నుంచి కాలనీని అనుసంధానం చేసే రోడ్డు లేకపోవడంతో రైల్వే స్థలం అనధికారికంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇంటి నిర్మాణాలు చేసుకునే సమయంలో, ఇతర పనుల కోసం ట్రాక్టర్లు, ఇతర వాహనాలు వస్తుండగా రైల్వే పోలీసులు కేసులు నమోదు చేస్తుండటంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటి వరకు ముగ్గురు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఆర్డీఓలు, పలువురు ఉన్నతాధికారులు కాలనీని పరిశీలించి వెళ్లినా సమస్యలు పరిష్కారం కాలేదని స్థానికులు వాపోతున్నారు. హైవేకు కాలనీకి మధ్యలో ఉన్న మార్కెట్ యార్డు స్థలంలో నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు భావించినా అది ఆచరణకు నోచుకోలేదు. రోడ్డు సమస్యకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని కాలనీ వాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం మండలంలో సుమారు రూ.3 కోట్ల నిధులతో సీసీ రోడ్ల పనులు చేస్తున్న కూటమి నేతలకు, అధికారులకు ఈ కాలనీ కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

సమస్యలతో సావాసం

కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. వర్షం కురిస్తే ద్విచక్ర వాహనాలను సైతం రైల్వే స్టేషన్‌లో రోజుకు రూ.20 చెల్లించి ఉంచుకోవాల్సిన పరిస్థితి. కాలనీలో పైపు లైన్లకు లీకేజీలు ఏర్పడి నీరు వృథా అవుతోంది. వీధిలైట్లు పూర్తి స్థాయిలో వెలగడం లేదు. కొన్ని స్తంభాలకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేయకపోవడంతో వాటి పరిధిలోని గృహాలు చీకట్లో మగ్గుతున్నాయి. రాత్రి వేళ విష సర్పాలు, అడవి పందుల బెడద అధికంగా ఉంది. అధికారులు స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.


వర్షం కురిస్తే అంతర్గత రోడ్డు పరిస్థితి ఇదీ

12 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం



12 ఏళ్ల క్రితం కాలనీలో ఇల్లు నిర్మించుకుని ఇక్కడే నివాసం ఉంటున్నాం. వర్షం పడితే రాకపోకలకు, పిల్లలు బడికి పోయి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట బయటకు రావాలంటే భయమేస్తోంది. ఇళ్లలోకి పాములు వస్తున్నాయి. స్తంభాలు ఉన్నా కొన్ని చోట్ల లైట్లు, తీగలు లేవు.

– చిట్టెం ఇస్రాయేలు, మదర్ థెరిసా కాలనీవాసి

అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదు



మదర్ థెరిసా కాలనీకి హైవే నుంచి కనెక్టివిటీ రోడ్డు వేసి కాలనీవాసుల సమస్యను పరిష్కరించాలని గత కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. వారు వచ్చి పరిశీలించి వెళ్తున్నారే తప్ప సమస్యకు మాత్రం పరిష్కారం దొరకడంలేదు. కాలనీని అభివృద్ధి చేస్తే మిగిలిన వారు గృహాలు నిర్మించుకుని అక్కడ నివాసం ఉండే అవకాశం ఉంది. ఉన్నతాధికారులు స్పందించి కాలనీకి కనెక్టివిటీ రోడ్డు, అంతర్గత రోడ్లు వేసి మౌలిక వసతులు మెరుగుపరచాలి.

– పానుగంటి షాలెంరాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు, కంభం


కాలనీ రహదారిని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్(ఫైల్)


కాలనీవాసులు ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్న రైల్వే స్థలం


వసతులు కల్పించాలని కోరుతున్న కాలనీవాసులు


అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్డు, ఇరువైపులా చిల్లచెట్లు

మహనీయుడు నేతాజీ

మార్కాపురం: దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసి యువతలో దేశభక్తిని పెంపొందించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పలువురు కొనియాడారు. నేతాజీ జయంతిని గురువారం స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఇన్‌చార్జి కృష్ణారావు మాట్లాడుతూ.. దేశంలో జాతీయ నాయకుల్లో జయంతి ఒక్కటే ఉండి వర్ధంతి లేని నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. యువత దేశభక్తితో పాటు జాతీయ భావాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, చిన్నయ్య, లక్ష్మీదేవి, చంద్రశేఖర్, ఆంజనేయులు, సతీష్, వాసవీప్రియ, కాశీం, చిన్న సత్యం తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్లుపాడు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులు 'బోస్' అక్షరాకృతిలో కూర్చుని నేతాజీని స్మరించుకున్నారు. నేతాజీ చేసిన పోరాటం గురించి లక్ష్మక్కపల్లి ఎంపీపీఎస్ స్కూల్లో హెచ్‌ఎం జగన్‌బాబు వివరించారు. దేశభక్తి, ధైర్యం, పోరాటం, స్వాతంత్ర్య సాధన కోసం బోస్ చేసిన పోరాటాలను లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మౌలాలి విద్యార్థులకు వివరించారు. నేటితరం యువత బోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.


తర్లుపాడు జెడ్పీ స్కూల్లో బోస్ అక్షరాకృతితో విద్యార్థుల నివాళి

హ్యాండ్ రైటింగ్‌పై విద్యార్థులకు శిక్షణ

లక్ష్మక్కపల్లి ఎంపీపీఎస్ విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్‌లో భాగంగా మూడు రోజులపాటు గ్రాఫోథెరపీలో శిక్షణ తరగతులను అడ్వకేట్ సీహెచ్ తిరుపాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఎం సొంత నిధులతో నోట్‌బుక్స్, పెన్సిల్స్ అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్‌ఎం, తిరుపాలయ్యను అభినందించారు.

సుభాష్‌చంద్రబోస్‌కు ఘన నివాళి

కంభం: ఆంధ్రప్రదేశ్ వాయిస్ అండ్ వెల్ఫేర్ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కరరావు, మాజీ సైనికుల సంఘం నాయకులు గుమ్మల పాండు, కొండయ్య, గోకర్‌బాష, కాశయ్య, రమణయ్య, నాసర్ తదితరులు పాల్గొన్నారు.


గొట్లగట్టు కేజీబీవీలో..

గిద్దలూరు రూరల్: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకురాలు నల్లబోతుల ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం శ్రమించిన గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు రామిరెడ్డి, పలువురు గ్రంథపాలక సభ్యులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: నేతాజీ సుభాస్ చంద్రబోస్ ఆశయాలు అనుసరణీయమని గొట్లగట్టు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం ఆయా పాఠశాలల్లో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ సామ్రాజ్యాన్ని నేతాజీ సుభాష్ చంద్రబోష్ గడగడలాడించిన తీరును విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గిద్దలూరులో నివాళులర్పిస్తున్న గ్రంథపాలకులు


కంభంలో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు


నేతాజీకి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

ఘనంగా ఉడుముల తనయుడి జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న డాక్టర్ అశోక్‌రెడ్డి

కొనకనమిట్ల: మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి తనయుడు వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు డాక్టర్ ఉడుముల అశోక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం రాత్రి చినారికట్లలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ అశోక్‌రెడ్డితో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ మాజీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సూరవరపు పెద్దవెంకటరెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, దివ్యాంగుల విభాగం కన్వీనర్ నుసుం బాలచంద్రుడు, జిల్లా కార్యదర్శి సీసీకేఆర్ శ్రీనివాసరెడ్డి, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, కారుమూరి వెంకటేశ్వరరెడ్డి, చక్కెర శ్రీధరరెడ్డి, అంకేపల్లి సుబ్బారెడ్డి, కోటపాటి బ్రహ్మరెడ్డి, కోండ్రు వెంకటేశ్వర్లు, వెంకటరావు, ఆర్యవైశ్య సంఘ నాయకుడు గోనుగుంట్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా గ్రూపులకు రుణాలు


మాట్లాడుతున్న వెలుగు డీపీఎం డేవిడ్

మార్కాపురం టౌన్: డ్వాక్రా గ్రూపులకు రుణాలు అందజేస్తామని వెలుగు డీపీఎం డేవిడ్ తెలిపారు. గురువారం స్థానిక ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో వెలుగు సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఎంటర్‌ప్రైజెస్ యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. హయ్యర్‌ఆర్డర్ ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రూ.5 లక్షల పైబడి యూనిట్ కాస్టును బట్టి రుణాలు మంజూరు చేస్తామన్నారు. క్లస్టర్‌లోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, దొనకొండ, కురిచేడు మండలాలకు 50 యూనిట్ల చొప్పున ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం సుబ్బారావు, ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఏపీఎం పిచ్చయ్య, రమేష్‌బాబు, నాగభూషణం, స్త్రీనిధి మేనేజర్ సులోచన, కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు ఆదర్శంగా ఉండాలి

కొనకనమిట్ల: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారం అందజేసి ఆదర్శంగా నిర్వహించాలని ఎంపీడీఓ ఈశ్వరమ్మ సూచించారు. గురువారం మండలంలోని చినమనగుండం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందజేయాలని సూచించారు. పరిశుభ్రత పాటించడంతోపాటు చిన్నారులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం వడ్డించాలని చెప్పారు. ఆమె వెంట ఈఓపీఆర్డీ శ్రీదేవి, కార్యదర్శి బ్రహ్మనాయుడు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగల అధ్యక్షుల నియామకం

బేస్తవారిపేట: వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షుడిగా ఎల్ల చంద్రమోహన్, మహిళా విభాగం ముడుగుల్ల రామ సుబ్బమ్మ, రైతు విభాగం దప్పిలి వెంకటరామిరెడ్డి, బీసీ సెల్ బట్టెం ఓబుల్‌రావు, ఎస్సీ సెల్ మెరిగ రవికుమార్, ఎస్టీ సెల్ పట్టావత్ బుక్కె రామ నాయక్, మైనార్టీ సెల్ షేక్ సయ్యద్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఎ.మధు, స్టూడెంట్ వింగ్ పాలకొలను మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ మల్లెల చంద్రశేఖరరెడ్డి, మున్సిపల్ వింగ్ సూరెపల్లి వెంకటరావు, ఆర్టీఐ వింగ్ రావిపాటి రామేశ్వరరెడ్డి, వలంటీర్ వింగ్ నాగిరెడ్డి తిరుపతిరెడ్డి, గ్రీవెన్స్ సెల్ డాక్టర్ మడ్డు శ్రీనివాస్ యాదవ్, వాణిజ్య విభాగం ఆరవీటి జనార్దనరావు, వీవర్స్ వింగ్ దోమల వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌టీయూసీ వెంగలనేని శ్రీనివాసులు, అంగన్‌వాడీ వింగ్ బెల్లం రమాదేవి, లీగల్ సెల్ కాకునూరి హిమశేఖర్‌రెడ్డి, కల్చరల్ వింగ్ యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, సోషల్‌మీడియా వింగ్ మెట్టు శివారెడ్డి, ఐటీ వింగ్ పోశన రాజశేఖర్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం షేక్ షబ్బీర్ బాషా, డాక్టర్స్ విభాగం భూమ నరసింహారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ వింగ్ బిక్కా రామాంజనేయరెడ్డి, బూత్ కమిటీ వింగ్ షేక్ అబ్దుల్ మునాఫ్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా బొల్లా బాలిరెడ్డిని నియమించారు. తమకు పదవి రావడానికి సహకరించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మార్కాపురం నియోజకవర్గంలో ..

మార్కాపురం: మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షుల జాబితాను వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. వైఎస్సార్ సీపీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా జంకె కృష్ణారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కంది ప్రమీలారెడ్డి, రైతు విభాగం గొలమారి సత్యనారాయణరెడ్డి, బీసీ సెల్‌కు సాధం వీరయ్య, ఎస్సీ సెల్‌కు ఆదిమూలపు లూక, ఎస్టీ సెల్‌కు విభూది సుంకయ్య, మైనార్టీ సెల్‌కు ఎస్‌కె సలీమ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు ఎం ఉత్తమ్ కుమార్, స్టూడెంట్ వింగ్‌కు వై.సంజీవరెడ్డి, పంచాయతీరాజ్ వింగ్‌కు తమ్మినేని వెంకటనారాయణరెడ్డి, మున్సిపల్ వింగ్‌కు ముల్లా ఖాదర్‌బాషా, ఆర్టీఐ వింగ్‌కు పఠాన్ ఆసీఫ్‌ఖాన్, వలంటీర్స్ వింగ్‌కు ఓర్సు వెంకటేశ్వర్లు, గ్రీవెన్స్ సెల్‌కు గుజ్జుల రమణారెడ్డి, వాణిజ్య విభాగానికి బొగ్గరపు శేషగిరిరావు, వీవర్స్ వింగ్‌కు పి.అంజయ్య, వైఎస్సార్ టీయూసీకి షేక్ మహమ్మద్ ఉస్మాన్, అంగన్‌వాడీ వింగ్‌కు షేక్ గౌసియా, లీగల్ సెల్‌కు భూపని కాశయ్య, కల్చరల్ వింగ్‌కు రఘుపతి శివ, సోషల్‌మీడియా వింగ్‌కు కోవెలకుంట్ల రాజబాలవర్దన్, ఐటీ వింగ్‌కు మందటి మహేశ్వరరెడ్డి, డాక్టర్స్ వింగ్‌కు యర్రం వెంకటరెడ్డి, పబ్లిసిటీ వింగ్‌కు చదలవాడ రమణారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం వింగ్‌కు కె.సుబ్బారావు, బూత్ కమిటీ వింగ్ అధ్యక్షునిగా నల్లబోతుల కొండయ్యను నియమించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

మార్కాపురం: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ఆర్టీఓ అమర్‌నాయక్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాల్లో భాగంగా గురువారం పట్టణంలోని ఎస్‌వీకేపీ కళాశాల నుంచి నాయుడుబజారు, తేరు బజారు మీదుగా మెయిన్ బజారు వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీఓ మాట్లాడుతూ.. రోడ్లపై వాహనాలను జాగ్రత్తగా నడపాలని డ్రైవర్లకు సూచించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. జాగ్రత్తగా వాహనాలు నడపాలని చెప్పారు. టూవీలర్స్ నడిపేవారు హెల్మెట్ ధరించాలని సీఐ సుబ్బారావు, ఎంవీఐ మాధవరావు విజ్ఞప్తి చేశారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. పరిమితికి మించి కూలీలను, ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు స్పష్టం చేశారు. క్షేమంగా వెళ్లి లాభంగా రావాలనే సూక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకొని వాహనం నడపాలని కోరారు. కార్యక్రమంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, ఆర్టీసీ డీఎం నరసింహులు, పట్టణ, రూరల్ ఎస్సైలు సైదుబాబు, అంకమరావు, డాక్టర్ రాజ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్టీఓ అమర్‌నాయక్, సీఐ సుబ్బారావు

కంభం: ఆటోల్లో రైతు కూలీలను పరిమితికి మించి తీసుకెళ్తే చర్యలు తప్పవని కంభం సీఐ కె.మల్లికార్జున హెచ్చరించారు. మండలంలోని జంగంగుంట్ల గ్రామంలో గురువారం సాయంత్రం ఎస్సై బి.నరసింహారావుతో కలిసి వాహనాలు తనిఖీలు చేశారు. ఆటోల్లో ఇతర ప్రాంతాలకు మిర్చి, పొగాకు పనులకు వెళ్లి వస్తున్న వారిని ఆపి అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లే సమయాల్లో ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

పశువుల పెంపకంలో జాగ్రత్త

రాచర్ల: పశువుల పెంపకంలో తగిన జాగ్రత్తలు వహించాలని అనుమలవీడు పశువైద్యాధికారి చక్రవర్తి పేర్కొన్నారు. మండలంలోని గౌతవరం, ఒద్దులవాగుపల్లె గ్రామాల్లో పశువైద్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. సీజనల్, ఇతర వ్యాధుల నివారణపై డాక్టర్ చక్రవర్తి అవగాహన కల్పించారు. అనంతరం గొర్రెలకు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందు తాపించారు. కార్యక్రమంలో రాచర్ల, అనుములపల్లె పశువైద్యాధికారులు హరిబాబు, శ్రావణ్‌కుమార్ శివ, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: పశువైద్య శిబిరాలకు పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని గొట్లగట్టు, కొనకనమిట్ల, పెదారికట్ల పశు వైద్యాధికారులు వి.రాజ్యలక్ష్మి, అమూల్య, శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని వింజవర్తిపాడు, వెలిగండ్ల, పెదారికట్ల గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. గేదెలు, గొర్రెలు, మేకలకు సాధారణ, గర్భ కోశ వ్యాధుల నిర్ధారణ, చూడి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి, సహాయకులు మేఘావత్ శివాజీ నాయక్, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, నాగార్జునరెడ్డి, పశు పోషకులు పాల్గొన్నారు.